Cell: 9440352036
మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
# చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 62 | Saturday 01.02.2025 | Price : Rs.3/- | Pages : 4
అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 62 | శనివారం 01.02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం

# కట్టుబడి ఉంది



### భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం..
### రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో పోలవరం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఇందుకు గాను కేంద్రం రూ. 12వేల కోట్లను కేటాయించిందని వెల్లడించారు. గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసి ఘన విజయం సాధించింది. అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి కూటమి అధికారంలోకి వచ్చింది. ఏపీ నుంచి 21మంది కూటమి సభ్యులు ఎంపీలుగా గెలిచారు. దీంతో దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో అతిపెద్ద భాగస్వామ్య పార్టీగా కూటమి ఆవిర్భవించింది. అప్పటి నుంచి రాష్ట్రానికి కేంద్రం కొత్త పథకాల మంజూరు, నిధుల కేటాయింపునకు అధిక ప్రాదాన్యం ఇస్తూ వస్తుంది. ఇందులో భాగంగా ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే రూ. 12 వేల కోట్లను మంజూరు చేసింది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు మూడు విడతలుగా మరో రూ. 11,440 కోట్లను మంజూరు చేసింది. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కూడా హడ్కో ద్వారా సుమారు రూ. 18వేల కోట్లను రుణంగా ఆయా సంస్థల ద్వారా కేటాయించింది. జాతీయ రహదారుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు భారీ ఎత్తున నిధులను కేటాయించింది.

**భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం.. రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు :**
ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు

మిగతా 2 లో

### ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే...
## డీఎస్సీ నోటిఫికేషన్
### : మంత్రి నారా లోకేశ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. డీఎస్సీ ప్రక్రియ మార్చిలో ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపే పూర్తి చేస్తామని తెలిపారు. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండడం తెలిసిందే. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ నియామకాలు చేపట్టింది తామేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో

మిగతా 2 లో

### కేంద్రానికి మద్దతు...
## ఉపసంహరించుకోవాలి
### చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హెూదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హెూదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హెూదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ

మిగతా 2 లో

### బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం...
# నింపుతుంది
### : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఎంపీలంతా పార్లమెంట్‌కు చేరుకున్నారు. సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాన

మిగతా 2 లో

### కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్-2047తో....
# ముందుకెళుతోంది

### రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వాసవీ మాతను కోరుకున్నా..: సీఎం చంద్రబాబు
### ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి -ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ
### అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా పెనుగొండ ఆలయంలో సీఎం పూజలు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వాసవీ అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. వాసవీ

మిగతా 2 లో

### నూతన టెక్నాలజీ సహాయంతో రాష్టాంలో...
# నేరాలను అరికడతాం
### ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ

మిగతా 2 లో

### టకీ టకీమని ఢిల్లీలో...
# పైసలు పడుతున్నాయ్..!
### కాంగ్రెస్ రైతు భరోసాపై కేటీఆర్ సెటైర్లు..!



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన

మిగతా 2 లో

# సంపాదకీయం

## ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది.బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది.. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973-74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు.నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.." కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయీకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని" చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి.. నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్ గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది.ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది.2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ది చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు.అయితే 2025లోఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి మాత్రమే టాక్స్ విధించాలని కోరుతున్నారు. అంటే రూ. 10లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారికి 10శాతం రూ. 20లక్షలకు పైగా ఉన్నవారికి 20శాతం.. రూ. 30లక్షలకు పైగా ఉన్నవారికి 30శాతం టాక్స్ విధానం ప్రవేశపెడితే అన్ని వర్గాలకు లాభదాయకమని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్.ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. 2014లో 3కోట్ల 65లక్షలమంది ఐటీ ఫైల్ చేయగా.. అది 2024కు రెట్టింపు అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్స్ ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019-20కాలంలో కార్పొరేట్ పన్ను రూ. 5లక్షల56వేల 876 కోట్లుంటే.. ఆదాయ పన్ను రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం.. ఉద్యోగుల్లో కలిగిన అవేర్‌నెస్ కారణంగా తర్వాత ఏడాది నుంచి ఇన్‌కం టాక్స్ రెవెన్యూ పెరుగుతూ వచ్చింది. కేవలం ఈ నాలుగేళ్లలోనే ఆదాయం పన్ను మూడింతలు పెరిగింది. 2023-24 పన్ను వసూళ్ల లెక్కలు చూస్తే.. ఇన్‌కం టాక్స్ రూ. 11లక్షల 56వేల కోట్లయింతే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 10లక్షల కోట్లు మాత్రమే.ఆదాయంపన్ను వసూళ్లు నాలుగురెట్లు పెరిగితే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు నానాటికీ తగ్గుతూ వస్తున్నాయి. 2019 నుంచి 2022వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ కంటే కార్పొరేట్ పన్ను వసూళ్లే అధికంగా ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ మారింది. దీనికి మెయిన్ రీజన్ డిజిటల్ ఎకానమీ పెరగడమే. గతంలో కంటే.. ఇప్పుడు ఏ ట్రాన్సాక్షన్ జరిగినా ఐటీ నోటీస్ కు వెళ్తోంది. ఏ ట్రాన్సాక్షన్ జరిగినా పాన్ కార్డ్ మేండేటరీ కావడంతో.. డైరెక్ట్‌గా ఐటీకి ఇన్ఫర్మేషన్ చేరుతోంది. అంతేకాదు ప్రాపర్టీ సేల్‌లో కూడా పాన్‌కార్డ్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం. అలాగే రూ. 50లక్షలు దాటిన ఏ కొనుగోలు అయినా 1శాతం టీడీఎస్ తప్పనిసరి చేసింది. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఐటీ డిపార్ట్‌మెంట్‌కు డిఫాల్ట్‌గా డేటా షేరింగ్ జరుగుతుండడంతో ఎక్కడ ఏ భారీ ట్రాన్సాక్షన్ జరిగినా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలిసిపోతోంది. అంతేకాదు 2023లో ఐటీ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను అడాప్ట్ చేసుకోవడంతో.. ప్రతి లెక్కా పక్కాగా ఐటీకి తెలిసిపోతోంది. అందుకే భారీగా పన్ను ఆదాయం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ. 10లక్షల వరకు ట్యాక్స్ మినహాయిస్తే ప్రభుత్వంపై రూ. 50వేల నుంచి రూ. లక్షకోట్ల వరకు భారం పెరిగే అవకాశం ఉంది. అయినా కేంద్రం వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెంచేందుకు స్లాబ్ సిస్టమ్‌లో చేంజ్ తీసుకురావచ్చన్న చర్చ జరుగుతోంది.భారత్-బ్రిటన్‌ను పక్కకు తోసి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం...

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. 'బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు.

**రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. :**

- భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మారుస్తాం
- నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం
- ఇండియా AI మిషన్‌ను ప్రారంభించాం.
- MSMEల కోసం క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ తీసుకొచ్చాం
- ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం
- ప్రపంచస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం
- చిన్న వ్యాపారసంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి
- ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం
- దేశీయ పౌరవిమాన రంగం అభివృద్ధి చెందుతోంది
- సైబర్ సెక్యూరిటీలో సమర్థతను పెంచుతున్నాం
- దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పు
- పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాం
- పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు కేటాయించాం
- దళితులకు, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు
- ఆదివాసీల ప్రాంతాల్లో 30 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం
- ప్రజారోగ్యం కోసం 1.75 లక్షల ఆరోగ్య మందిరాలు ఏర్పాటు చేశాం
- పెరుగుతున్న క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని.. పలు క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ సుంకాలు తొలగించాం
- రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం
-ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం
- రక్షణరంగంలో ఆత్మనిర్భరతకు ప్రాధాన్యం ఇస్తున్నాం
- అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం
- భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది
- భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం
- రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం
- కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం
- ఆర్టికల్ 370 తర్వాత జమ్ము కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి
- సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది
- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది
- సామాజకి, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచింది.
- మన ముందున్న ఏకైక లక్ష్యం.. వికసిత్ భారత్ నిర్మాణమే.

## టకీ టకీమని ఢిల్లీలో...




కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టాణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు.

**డైలాగులు కొడితే కాదు.. :** పదేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

**కొత్త జిల్లాలతో ప్రజల దగ్గరకు పాలన.. :** కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. కానీ అదే నల్లగొండ పట్టణంలో నాలుగు నెలలుగా సిబ్బందికి జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**మంత్రి సీనియర్ అయినా అభివృద్ధి పట్టించుకోలే.. :** నల్లగొండ పర్యటన తర్వాత నన్ను బచ్చగాడు అంటున్న మంత్రి.. సీనియర్ అయ్యుండి పట్టణ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోసపూరిత 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదన్నారు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారని.. కానీ, టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయన్నారు. ఆరున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇవ్వనేలేదంటూ అబద్ధాలు చెబుతుందన్నారు. ఈ విషయం అప్పటి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందన్నారు. డూప్లికేట్ గాంధీలకు తెలంగాణ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బుద్ధి ఇవ్వాలని మహాత్ముడి విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన...

# వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 31 : వరదయ్య పాలెం మండలం ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే సమాజం మొత్తం రోగాల కుంపటిగా మారిపోతుంది... పారిశుద్ధ్య కార్మికులతోనే సమాజం సుభిక్షంగా ఉంది..మనం పనికిరాదని పడేసే చెత్త చెదారం వారి చేతులతో ఎత్తి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి నివాస గృహాల నుండి వీధుల వరకు ఎల్లప్పుడు మనం ఆరోగ్యంగా ఉండేటందుకు వారు చెత్తను ఏరివేసి పరిసరాలను శుభ్రంగా ఉంచి వారు చేస్తున్న వృత్తి కి సలాం చేయుట తప్పదు....ప్రమాదం అని తెలిసిన ఈ పనిని వారు ఎన్నుకొని ఈ వృత్తి దేవుడిచ్చిన వరమని భావించి వారు చేస్తున్న ఈ వృత్తి ప్రత్యేకమైనది వెలకట్టలేని విలువైనది ఏ ఇతర వృత్తులతో వీళ్ళని పోల్చడం కూడా సబబు కాదు అందుకోసమే సన్మానించడం జరిగింది.....సమాజ శ్రేయ స్సు ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వృత్తినే దైవంగా భావించి వారు అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రపరిచే క్రమంలో తమ శరీరాలను అపరిశుద్ధ మురుగు నీటి గుంటల్లో దిగుతూ శుభ్రపరుస్తూ వారు చేసే పని నిజంగా అన్ని సేవల్లో అత్యుత్తమమైన మొదటి సేవ అనక తప్పదు...అని తెలిపారు..విలువలతో వృత్తిని నిర్వహిస్తూ... సమాజానికి కీలకంగా ఉపయోగపడే పారిశుద్ధ కార్మికులను సన్మానించి వారి సేవలు ఎంత విలువైనవో.... సమాజం గుర్తు పెట్టుకోవాలని సందేశం ఇస్తూ ఎస్సై మల్లికార్జున చేసిన కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ , ప్రింట్ పత్రిక విలేకరులు మీడియా తరఫున అభినందిస్తూ

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే...

నిత్యం సంప్రదింపులు జరుపుతోందని, విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో టీచర్ల అభిప్రాయాలు ఉంటాయని వివరించారు. విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు వింటున్నారని, ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. విద్యా వ్యవస్థలో అనాలోచిత నిర్ణయాలు తీసుకోకూడదని, అందుకే తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో భాగస్వాములతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు.

## బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం...

మంత్రి నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు.ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

## నూతన టెక్నాలజీ సహాయంతో ...

కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

## కూటమి ప్రభుత్వం...

మాతను కొలిస్తే సుఖశాంతులు, ఐశ్వర్యం నిండుగా లభిస్తాయని చంద్రబాబు వివరించారు. ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకెళుతోందని అన్నారు. ఈ విజన్ సాకారం చేయడంలో ఆర్యవైశ్యులు ప్రధాన పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షను వ్యక్తం చేశారు.

**ఎన్డీఏ కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ :**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్డీఏ కూటమి భాగస్వామ్య నేతలకు చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలని సూచించారు.ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందన్నారు. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదని పేర్కొన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. కాగా, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉండనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనిలో భాగంగా ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

## కేంద్రానికి మద్దతు...



ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## కంగుంది గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని......
## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన
## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 31: కుప్పం మండలం కంగుంది గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ, పలు రికార్డులను సైతం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అన్ని పథకాలు సక్రమంగా విద్యార్థులకు చేరేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను బోధించి, వారి బంగారు భవితకు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయోవృద్ధుడికి సాయంగా...
## కుప్పం నియోజకవర్గ టిడిపి
### విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 31: కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా సముదాయ ప్రాంగణం నందు ఒక గుంత ప్రాంతంలో వయోవృద్ధుడిని స్థానికులు గుర్తించారు. వృద్ధుడి వివరాలు ఆరా తీయగా తమిళనాడు రాష్ట్రం ధర్మపురి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే సమాచారాన్ని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ కు



చేరవేశారు. సమాచారాన్ని అందుకున్న ఆయన వెంటనే నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణానికి చేరుకుని వయోవృద్ధుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, భోజనం పెట్టి, తన స్వగ్రామం చేరుకోవడానికి వృద్ధుని బస్సు ఎక్కించి, ప్రయాణపు ఖర్చులను సైతం వారే భరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణన్, దళిత నాయకులు నాగరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులకు....
## ప్రత్యేక తరగతులు



గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు "సి", "బి"సర్టిఫికేట్ పరీక్ష కోసం జనవరి 31 నుండి ఫిబ్రవరి 4 వరకు చిత్తూరు నుండి వచ్చిన ఎన్సిసి ప్రత్యేక సిబ్బంది తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయం నుండి ఎన్సిసి అందం అల్ ఇండియా నేషనల్ క్యాంపులకు హాజరు అయినట్టు తెలిపారు. 23 డిసెంబర్ 2024 నుండి 3 జనవరి 2025 వరకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ అటాచ్‌మెంట్ క్యాంప్‌కు ఎస్ ఓ యు బి.విజయ్ కుమార్, ఎస్ కె.శివ కుమార్ క్యాంపుకి హాజరు అయ్యి క్యాంపును విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంప్ బెలగావిలో 15 డిసెంబర్ 2024 నుండి 22 డిసెంబర్ 2024 వరకు జరుగగా అందులో జె యు ఓ కె. ప్రశాంత్ క్యాంపుకి హాజరు అయ్యి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆల్ ఇండియా గర్ల్స్ ట్రెక్కింగ్ క్యాంప్ -2 గుంటూరులో 16 జనవరి 2025 నుండి 23 జనవరి 2025 వరకు జరిగిందన్నారు. ఇందులో తమ విశ్వవిద్యాలయం నుండి క్యాడెట్లు కె.రేష్మా, రమణి, ఎం.అంజినీదేవి క్యాంపు కి హాజరు అయ్యి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.



### ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న జయంతి ని......
## ఘనంగా నిర్వర్తించిన భారతీయ అంబేద్కర్ సేన నాయకులు
## శ్రమజీవుల విముక్తిదాత గద్దర్ అన్న...

శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 31: భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటియం శివప్రసాద్, ఆదేశాల మేరకు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ ఉలగనాథన్ గణపతి సూచనల మేరకు,కుప్పం నియోజక వర్గం శాంతిపురం అంబేద్కర్ సర్కిల్ లో ప్రజాయుద్ధనౌక శ్రామికవర్గాల విముక్తిదాత,సమ సమాజ నిర్మాణం కోసం తన తుదిశ్వాస వరకు పోరాడిన సంఘసంస్కర్త,గద్దరన్న గారి జయంతిని భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి భారతీయ అంబేద్కర్ సేన నాయకులు మాట్లాడుతూ,గద్దరన్న తన గలం ద్వారా మాట ద్వారా పాట ద్వారా ఈ దేశంలో నిద్రపోతున్న ప్రజలను తట్టి లేపిన మహనీయుడు గద్దరన,అని ప్రశంసలు కురిపించారు. బడుగు బలహీన వర్గాల బానిస సంఖ్యళ్ల విముక్తే ధ్యేయంగా పోరాడిన నిస్వార్థపరుడు గద్దర్ అన్న అంటూ చెప్పుకొచ్చారు. తన జీవిత ప్రస్థానంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎన్ని ఆటంకాలు




ఎదురైనా తుపాకి గుండ్లు సైతం లెక్కచేయ కుండా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన పోరాట యోధుడు గద్దర్ అన్న అని పేర్కొన్నారు. మొదటగా మార్క్సిజాన్ని ఎత్తుకొని తదనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాల స్ఫూర్తిని వ్యాప్తి చేస్తూ భారత రాజ్యాంగాన్ని రక్షించే దిశగా ప్రయాణం చేసిన మానవ శాస్త్రవేత్త గద్దర్ అన్న, ఆయన కలలుగన్న సమాజం కోసం భారతదేశ ప్రజలమైన మనము కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ యం బాలకృష్ణ, బాస్ జిల్లా నాయకులు శంకరప్ప, బాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహేష్, బాస్ కుప్పం నియోజకవర్గం నాయకులు జై చంద్ర,బాస్ నాయకులు శ్రీనివాసులు, నాగభూషణం, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ...
## పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం





వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వికోట మండలంలోని కుంబార్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం జరి గింది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా వికోట ఎం ఈ ఓ చంద్రశేఖర్,కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.చంద్రశేఖర్ మాట్లాడు తూ విద్యార్థులు క్రమశిక్షణ కూడిన విద్య ను అభ్యసించాలని అని అన్నారు. అదే విధంగా మంచి కార్య క్రమాలు చేస్తున్న కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ డా.ఎం. పవన్ కళ్యాణ్ ని,సభ్యులను అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి చదివే 39 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి(అట్ట, పెన్,పెన్సిల్,స్కేల్,షార్ప్ నర్,రబ్బర్) అతిథులు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధా నోపాధ్యా యులు రవి, కళ్యాణ్ ఫౌండేషన్ సౌత్ ఇండియా ఇంచార్జి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్ర హ్మణ్యం, వికోట అధ్యక్షుడు ఇమ్రాన్,కార్యదర్శి మధు, ఉపాధ్యాయులు,పి ఈ టి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జనవరి 31: అన్నమయ్య జిల్లా పీలేరు రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమారి ఎంజేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మహిళలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది చేయడం జరిగినది ఇందులో ముఖ్యంగా ద్విచక్ర వాహనము డ్రైవ్ చేసేవారు. ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ మార్కున్న ఫోర్ వన్ ఫైవ్ వన్ హెల్మెట్ ని ధరించాలని అలాగే పిల్లను డ్రైవర్ అలాగే సెల్ ఫోన్ డ్రైవ్ చేయకుండా వాళ్ళ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలి, ఇందులో ముఖ్యులుగా ఎంజెఆర్ మాధవి లత అలాగే డాక్టర్లు గుప్తా హాస్పిటల్ నుంచి డాక్టర్ మమత లక్ష్మి శ్రీనివాస్ అశ్విని హాస్పిటల్ నుంచి డాక్టర్స్ మరియు షీ సంస్థ నుండి డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వైభవంగా కన్యకా పరమేశ్వరి....
## మహోత్సవం
### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పంచిన ఎమ్మెల్యే అమర్



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31: పలమనేరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకట రమణ స్వామి ఆలయంలో శుక్రవారం జరి గినశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ మహోత్సవం వైభవంగా జరిగింది. పలమనేరు శ్రీ వాసవి వైభవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ఆత్మార్పణ మహోత్సవానికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవా రికి ఆయన పట్టు వస్త్రాలను సమర్పించి ఆలయంలో చేపట్టిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఆర్వీ. బాలాజీ, సత్య ప్రకాష్, సీతా రామయ్య,రాజప్ప శెట్టి,నరేంద్ర, కార్తీ, శ్యాము,బాలాజీ,శ్రీకాంత్,కృష్ణమూర్తి, నాగ రాజు తదితరులతో పాటు పలమనేరు గంగవరం టీడీపీ నాయకులు, స్థానికులు ఉన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన.....
## బాధ్యత అధికారులదే



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31: ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని నెరవే ర్చాల్సిన బాధ్యత అధికారులదేనని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం ఎంపీడీవో కార్యాలయంలో శు క్రవారం మండల స్థాయి అధికారులతో ఆయన శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన ఆరు నెలల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు ప్రజాప్రతిని ధులు, అధికార పార్టీ ముఖ్య నేతలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను నిర్వ హించాలని సూచించారు. ప్రధానంగా తాగునీరు, రెవెన్యూ, ఉపాధి పనులు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, పెండింగ్ పనులు తదితరాంశాలపై ఆయన అధికా రుల నుంచి క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష లో ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ మాధవ రాజు,నాయ కులు విష్ణువర్ధన్ రెడ్డి,సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి,ప్రసాద్ నాయుడు, రామ్మో హన్, సతీష్,మురళి,గిరిధర్ గోపాల్, హరి బాబు, రహీం ఖాన్, చిట్టిబాబు,ఆనంద్, మొగిలీశ్వర్, రాము, చంద్రశేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఏ వన్ పౌండేషన్....
## ఎన్జీవో ఆధ్వర్యంలో అన్నదానం.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గం వీకోట మండలం. వీకోట మండల సమీపంలోని కర్ణాటక తాటిరెడ్లపల్లి గ్రామానికి చెందిన కళ్యాణమ్మ కుమారుడు రామకృష్ణప్ప జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వీకోట పట్టణంలోని సంఘమిత్ర అనాథలు, వృద్ధాశ్రమం మరియు ఆదర్శ పాఠశాల కు చెందిన నిరుపేదలకు అన్నదానం వితరణ చేసినారు.ఈ కార్యక్రమానికి వి కోటలోని ఏ వన్ ఫౌండేషన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ జిక్రియ, చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ నాగరాజ్ హరి మరియు కళ్యాణ్ అమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కత్తుల వంతెన మీద కవాతు చేసిన యోధుడు

### భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ గారి జయంతి
### – బాస్ రాష్ట్ర కన్వీనర్ యు గణపతి యుద్ధ నౌక గద్దర్ ను కొనియాడారు

వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జనవరి 31:కత్తుల వంతెన మీద కవాతు చేసిన పీడిత వర్గాల గొంతుకగా పాటనే అస్త్రంగా చేసు కున్న ప్రజా ఉద్య మాల్ల సాంస్కృతిక, విప్లవోద్యమం, అగ్గిధళంతో యుద్ధం చేసిన దళితో ద్యమ బావుట,అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తినగళం. తెలంగాణ ఉద్యమానికి, ఊపిరులూదిన పోరుగానం.. సిద్ధాంతాల మేళవింపుతో పరిఢవిల్లిన కవిగాయనక శిఖరం,ఐదు దశాబ్దాలు గొంతుక తో గజ్జల సవ్వడితో. సమాజ స్థాపన కోసం, పేదోళ్ల పక్షాన..జనం గుండె చప్పుడై గళం ఎత్తి...పేదల బిడ్డల కోసం తన జీవితాన్నే ధారపోసిన యోధు డు..అభ్యుదయపు ఆటపాటలు ఉన్నంత కాలం.. అశేష ప్రజల గుండెల్లో నిలిచిపో యిన జ్ఞాపకం గద్దరన్న..గద్దర్ అంటే పేరు కాదు ఒక యుద్ధం.. ముక్తకంఠం..అది ప్రజా యుద్ధం..ఈ భూమ్మీద దోపిడీ అణచివేత ఉన్నంత కాలం గద్దరన్న పాట ఉంటుంది. సమ సమాజ నిర్మాణానికి తాను మరణిం చే వరకు పరితపించి శ్రమియించిన గొప్ప సంస్కరణ వేత్త సమాజ హితమే దేశ హితం అని, "అంబేద్కర్ – ఫూలే– కారల్ మార్క్స్" ల సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గద్దర్ లాఠీ లకు, తూటాలకు వెన్ను చూపకుండా నిచ్చె న మెట్ల వ్యవస్థలోని కింది స్థాయిలో అణ చివేతకు, అస్పృశ్యతకు గురి యితున్న పీడిత జనాల గొంతుక గా మారినందుకుఈ సమాజం ఆయనకు తూట ను బహుమా నంగా ఇస్తే తన శరీరంలో చచ్చేదాకా దాచు కున్న విదర హృదయం కలిగిన గొప్ప తత్వ వేత్త గద్దర్ ఆయనపాట,ఒకమేలు కొలుపు. ఆయన ఆట,పాట, మాట ఒక చైతన్యం. ఒక ఉద్యమం.గద్దర్ పాటలన్నీ ఒకెత్తయితే గద్దర్ పాడుతున్నప్పుడు పలికించే హావ భావాలు ఒకెత్తు. అది అతనికి మాత్రమే అబ్బిన కళ. ఆ కళలో ఆయనో సిద్ధహస్తు డంటారు అతని సహచరులు. 'మదనా సుందారి' పాట పాడుతూ అమ్మాయి లో ఉండే వయ్యారాన్ని పలికిస్తాడు. గాల్లోకి ఎర్రజెండా ఎగరేసి పట్టుకొని ఓ పసిబిడ్డను లాలించే తండ్రవుతాడు. తన చేతిలోని ఎర్రజెండా ఎగురేస్తూనే సమరశంఖం పూరి స్తున్న యోధుడిలా సన్నద్ధమై వస్తున్నట్లు కనిపిస్తాడు సాయుధ పోరాటం ఒక ఉద్యమ రూపం మాత్రమే.అందుకే, ప్రజల్లో భావ విప్లవం తీసుకురావడానికి ఆయన సాంస్కృతిక ఉద్యమం వైపు అడుగులు వేశారు.తాను కలలుగన్న బహుజన రాజ్యాధికారం కోసం కొత్త గొంతు వినిపిం చారు. 'పీపుల్స్‌వార్‌కు నా రాజీనామా' అంటూ సంచలన ప్రకటన చేశారు గద్దర్. అలా దళిత, గిరిజన, బహుజన పీడితుల కోసం వర్గపోరాటం మొదలుపెట్టారు. రాజ కీయశక్తిగా మారాలని ప్రజలను కూడగట్టు కున్నారు.ఓట్లవిప్లవం రావాలి. రాజకీయ నిర్మాణ రూపం. ఓట్లతో రాజకీయ మార్పు రావాలి. భారత రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన అవసరం ఉంది. నూటికి నూరు పాలు ఓటు హక్కు వినియోగించుకోండి. అమరవీరులకు జోహార్లు. వారి స్వప్నాల ను నిజం చేద్దాం. మంచి రోజులు వస్తాయ న్న నమ్మకం ఉంది.అంటూ తన సందేశాన్ని ఇచ్చారు.ఇలా ఎన్నో మలుపుల తర్వాత నా తండ్రి అంబేద్కర్ దగ్గరకు వచ్చాను అంటూ. ఈ యంగ్ ఇండియాలో ఒకవైపు తిరుగుబాటు, రెండో వైపు ఓటు



కూడా ఉండాలని విశ్వసించాడు తాను నమ్మిన సిద్ధాంతం వేలాది మందిని, ఉద్యమాల వైపు నడిపించినా, చివర్లో తాను నమ్మిన సిద్ధాంతం బుల్లెట్ కంటే, బ్యాలెట్ మాత్రమే ప్రజల తలరాతలను మార్చుతుందని... నమ్మిన అతి అరుదైన ఉద్యమ నాయకు డు గద్దర్ దళిత ఉద్యమం, స్త్రీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం.. ఇలా దేశంలో గద్దర్ పాల్గొనని ఉద్యమం అంటూ లేదు. ఏ ఉద్యమంలో ఉన్నా తిరగబడకపోతే జరు గుబడి లేదు' అనే సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు.కులం, వర్గం రెండూ పోవాలని జమిలి ఉద్యమాలు జరగాలని అనేక ఉద్యమాలు చేశారు. అంబేద్కర్,పూలెలతో పాటు మార్క్స్‌ను తీసుకెళ్లాలన్నది గద్దర్ ఉద్దేశం. యాభై సంవత్సరాల ప్రయాణం, 32 కేసులు, 6 తుపాకీ గుండ్లు, అజ్ఞాత వాస జీవితం, జైలు జీవితం, సర్వస్వం త్యాగం చేయటం. ఇలా ఎన్నో మలుపుల ఎవరికి తెలియని కన్నీటి వేదన అన్యాయా పు మను సంస్కృతిని కుక్కుట వేలుతో తెగ నరకాలన్న సంకల్పంతో పంచశీల జెండా ను భుజాలపై మోసిన బౌద్ధతత్వికుడు గద్దర్ పేద విద్యార్థుల కోసం మహా బోధి విద్యాలయం స్థాపించి నిరుపేద విద్యార్థు లకు విద్యను అందించిన అక్షర అభ్యు దయ ధాత గద్దర్ ఈ కార్యక్రమంలో భారతీ య అంబేద్కర్ సేన జిల్లా కార్యదర్శి సి వినోద్ కుమార్ బాస్ మండల కార్యదర్శి సురేష్, బాస్ నాయకులు నారాయణ స్వామి దాము,చిన్న, అతని అభిమానులు పాల్గొన్నారు.

